నాగమణి హత్య కేసులో పోలీస్ అధికారిపై బదిలీ వేటు?

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ కొంగర నాగమణి హత్య కేసులో నిర్ల క్ష్యంగా వ్యవహరించారని ఇబ్రహీం పట్నం పీఎ్‌సకు చెందిన ఓ పోలీస్ అధికారిపై రాచకొండ కమిషనర్ సుధీ ర్‌బాబు బదిలీ వేటు వేసినట్లు తెలు స్తోంది. ఈ నెల 2న ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ వద్ద హత్య నాగమణి హత్య జరిగింది. కాగా పోలీస్ అధికారిని కమిషనరేట్‌కు అటా చ్ చేసినట్లు సమాచారం. రాయపో ల్‌కు చెందిన నాగమణి అదే గ్రామా నికి చెందిన బండారి శ్రీకాంత్‌ను ప్రేమించి కులాంతర వివాహం చేసు కుంది. కాగా వీరు పెళ్లైన తర్వాత రక్షణ కోసమని ఇబ్రహీంపట్నం పోలీ సులను ఆశ్రయించారు. ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. కులాంతర వివాహం చేసుకున్న అక్కపై కక్షపెం చుకున్న నాగమణి తమ్ముడు పరమేష్ పథకం వేసి మరీ అక్కను నరికి చంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఓ పోలీసు అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో అత డిపై బదిలీ వేటు వేసినట్లు తెలిసింది.

మరో నిందితుడి రిమాండ్

ఈ నెల 2న ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్‌లో జరిగిన కానిస్టేబుల్ కొంగర నాగమణి హ త్య కేసులో నిందితుడు ఎ-2గా ఉన్న అచ్చెన శివ(22)ను గురు వారం రా త్రి రిమాండ్‌కు తరలించి నట్లు ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పర మేష్‌ను ఈ నెల 3న రిమాండ్ తరలించిన విష యం తెలిసిందే. కాగా నాగమణి రాయపోల్‌లోని అత్తగారింటికి వచ్చినప్పు డు ఆమె కదలికలను ఎప్పటికప్పుడు శివ ఫోన్‌లో పరమేష్‌కు చేరవేశాడ నే అభియోగంపై అతడిని రిమాండ్‌కు తరలించారు.


పేదలకు సొంతింటి కల త్వరలో నెరవేరనుంది. ఎట్టకేలకు ఇంది రమ్మ ఇళ్ల పథకానికి ముంద డుగు పడింది. ఈ పథకం అమ లుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుంది. ఇందు కోసం ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించి లబ్ధిదా రుల ఎంపికకు సర్వే ప్రారంభిం చింది. పదకొండు నెలలుగా ఎదు రుగా చూస్తున్న దరఖాస్తుదారులు లబ్ధిదారుల ఎంపికను వేగవం తంగా చేయాలని కోరుతున్నారు.



సొంతింటిపై ఆశలు

చురుగ్గా ఇందిరమ్మ ఇళ్ల సర్వే..!

- ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత
- ప్రత్యేక యాప్ ద్వారా అర్హుల ఎంపిక
- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 3,75,013
- ఇప్పటి వరకు 4 వేల దరఖాస్తుల పరిశీలన
- తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు



రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపే దల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు శరవేగంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తు లను వడపోసిన అధికార యంత్రాంగం... ఇప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలనకు సిద్ధమైంది. అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సర్వే చేస్తుంది. ఆరు గ్యారెంటీల అమ లులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు అర్హు లైన వారిని ఎంపిక చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ యాప్‌లో అధికారులు అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేస్తున్నారు. గృహ నిర్మాణ, మున్సిపల్,

మిగతా 8వ పేజీలో...

హౌజింగ్‌శాఖ పునరుద్ధరణ

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను తొలగించింది. హౌజింగ్ శాఖలోని ఉద్యోగులను ఇతర శాఖల్లోకి బదలాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం.. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆ శాఖను మళ్లీ పున రుద్ధరించింది. ఈ శాఖ అధికా రుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ పథ కాలను పర్యవేక్షణ జరగనుంది.



శరవేగంగా సర్వే

జిల్లాలో ఇంది రమ్మ ఇళ్ల సర్వే శర వేగంగా సాగుతోంది. పంచాయతీ కార్యద ర్శులు, మున్సిపల్ అధికారులు ఇంటింటి సర్వే చేప డుతున్నారు. ఇప్ప టికే ఇందిరమ్మ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న అధికా రులు సర్వేను వేగిరం చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 3.75 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అందులో సుమారు 4 వేల ఇళ్ల వరకు సర్వే పూర్తి చేశారు.

రామచంద్రయ్య
జిల్లా హౌజింగ్ శాఖ అధికారి



మహేశ్వరంలో నెలకొన్న సమస్యలను కేఎల్లార్‌కు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరంలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు

- భూ సేకరణకు ప్రభుత్వం ఆదేశాలు
- మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ వెల్లడి

మహేశ్వరం, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ రెవెన్యూలో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు 30 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజక వర్గం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం మహేశ్వరం లోని సమస్యలను పరిశీలించేందుకు వచ్చిన ఆయన మాట్లాడుతూ 25 ఎకరాల్లో మెడికల్ కళాశాల, 5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కావాల్సిన భూమిని పరిశీలించాలని సంబంధిత అధికారు లను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అదేవిధంగా వైద్యసేవల కోసం కేఎ ల్ఆర్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదే విధంగా మహేశ్వరం ప్రధాన చౌరస్తాలో రాజకీయ పార్టీలు, కులమతాల కతీతంగా జాతీయోద్యమ, సంఘసంస్కర్తల నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏ వర్గం అసంతృప్తి చెందకుండా, వాహనదా రులు ఇబ్బందులు పడకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చౌర స్తాలో ఉన్న సర్కిల్ రింగ్ అంతర్భాగంలో విగ్రహాలను ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు జంగారెడ్డి, కూన యాదయ్య, కాకి ఈశ్వర్, ఇజ్రాయెలు, వత్తుల రఘు పతి, రాజునాయక్, లాజర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సీపీఐని బలోపేతం చేయాలి

- పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

చేవెళ్ల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో సీపీఐని బలోపేతం చేసేం దుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి తెలిపారు. పార్టీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా గురు వారం చేవెళ్ల మండల పరిధి లోని బస్తేపూర్ గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద లకు ఎర్ర జెండా నిరంతరం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల సత్యనారాయణచారి, మండల మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, నాయకులు మగ్బుల్, మాణయ్య, జంగయ్య, పెంటయ్య, వెంటకయ్య, అంజయ్య, సువర్ణ పాల్గొన్నారు.

జిల్లాలో నేడు

షాద్‌నగర్‌లో పత్తి కొనుగోళ్లు బంద్

షాద్‌నగర్, డిసెంబరు 12: (ఆంధ్రజ్యోతి) : షాద్‌నగర్ సీసీఐ పరిధిలో శుక్రవారం పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచనకృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మిల్లుల్లో పత్తి పేరుకుపోయినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. శనివారం, ఆదివారాలు సెలవు రోజులు కాబట్టి సోమవారం నుంచి తిరిగి కొనుగోళ్ల ప్రారంభిస్తామ న్నారు. రైతులు పత్తి విక్రయాల కోసం రావొద్దని సూచించారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

- అట్టహాసంగా సీఎం కప్ పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- విజేతలకు బహుమతులు అందజేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



8

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభమెప్పుడో?

- నిర్మాణం పూర్తయినా అందని బిల్లులు
- మార్కెటింగ్ శాఖకు మడిగెలను అప్పగించని కాంట్రాక్టర్
- వృథాగా దుకాణ సముదాయం



8

డైట్, కాస్మొటిక్ చార్జీలు 40శాతం పెంపు

14వ తేదీన పండగ వాతావరణంలో కార్యక్రమం

జూమ్ మీటింగ్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి సమీక్ష



రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు కార్యక్ర మాన్ని పండగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలె క్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం ఆయన జూమ్ మీటింగ్ ద్వారా ఈ విషయంపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్ర మాన్ని ఈనెల 14న జిల్లాలోని 57 రెసిడెన్షి యల్ పాఠశాలల్లో, 99 సంక్షేమ హాస్టల్స్‌లో పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వ హించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లను ముందుగానే చేయాలని తెలి పారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు, పంచా యతీ అధికారులు, జిల్లా స్థాయి స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమా లను పర్యవేక్షించాలని తెలిపారు. హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల పరిసరాలను, తర గతి గదులను, మరుగుదొడ్లను పరి శుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా హాస్టల్ వార్డెన్స్, పాఠశాల ప్రిన్సిపల్స్ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వా నించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యా ర్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకోసం విద్యా ర్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాల న్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమం జరగాలని, అనం తరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచి కరమైన భోజనం సిద్ధం చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రతీ హాస్టల్‌కి ఒక అధికారిని నియమించి పర్యవేక్షించేలా ప్రణా ళిక రూపొందించుకోవాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు, హాస్టల్ వార్డెన్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగ కుండా చూడాలని అధికారులను ఆదేశిం చారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ అధికా రులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంట్ అధికారులు తమ విధులను సక్ర మంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు.





ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఏవో నర్సింహారావు

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు

శంకర్‌పల్లి, డిసెంబరు12 (ఆంధ్ర జ్యోతి): ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహా రావు దుకాణదారులను హెచ్చరిం చారు. శంకర్‌పల్లిలోని ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో నిలువ ఉన్న ఎరువుల వివరాలు, అమ్మిన వివరాల రికార్డు లను పరిశీలించారు. రైతులకు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్ర యించాలని దుకాణదారులకు సూచించారు. ప్రభుత్వం సూచించిన ధరలకే ఎరువులను అమ్మాలని అన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మోకిలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో ముచ్చటించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను విని యోగించుకోవాలని ఆయన తెలి పారు. ఆయన వెంట చేవెళ్ల వ్యవ సాయ శాఖ ఏడీ సురేష్‌బాబు, ఇన్ చార్జి వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఏఈఓ రామకృష్ణారెడ్డి, మోకిల ప్రాథమిక సహకార సంఘం సీఈఓ వేణు తదితరులు ఉన్నారు.



పాఠశాల తరగతి గదులకు వేసిన రంగులు

కార్పొరేట్‌కు దీటుగా..

మేడిపల్లి ఉన్నత పాఠశాలలో సకల సౌకర్యాలు

- వసతుల కల్పనకు ముందుకు వచ్చిన అమెజాన్ సంస్థ
- రూ.70లక్షలతో మరమ్మతు పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు



పాఠశాలలో నిర్మించిన మూత్రశాలలు, మరుగుదొడ్లు

యాచారం, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : యాచారం మండలం మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థలో ఉండేది. సరి పడా తరగతి గదులు లేక విద్యా ర్థులు ఇబ్బంది పడేవారు. మూత్రశా లలు, మరుగుదొడ్లు లేక బాలికలు, ఉపాధ్యాయినిలు నరకం అనుభవిం చేవారు. ఇదంతా గతం. మూడు నెలల వ్యవధిలో పాఠశాల రూపురే ఖలే మారిపోయాయి. అమెజాన్ సంస్థ ప్రతినిధుల సహకారంతో

మిగతా 8వ పేజీలో...

వైకల్యాన్ని జయించి.. క్రీడల్లో రాణించి!


- జాతీయస్థాయి దివ్యాంగ పోటీల్లో యువకుడి ప్రతిభ
- ఓపెనింగ్ బౌలర్‌గా తెలంగాణ జట్టులో కీలకపాత్ర

లక్ష్యాన్ని సాధించడంలో అంగవైకల్యం అడ్డుకాదని చౌడాపూర్ మండలం మరికల్ గ్రామానికి చెందిన సంధిగారి నరేశ్ నిరూపిం చాడు. నేషనల్ వీల్‌చైర్ క్రికెట్ పోటీల్లో నరేశ్ ప్రతిభ చాటాడు. ఇటీవల మధ్యప్రదేశ్ భోపాల్‌లో జరిగిన నేషనల్ వీల్‌చైర్ క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ వీల్‌చైర్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. జమ్ముకశ్మీర్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 7వికెట్ల తేడాలో జట్టు విజయం సాధించింది. ఈ టోర్నీలో నరేశ్ బెస్ట్ బౌలర్‌గా రాణించాడు.

కులకచర్ల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి)

6










యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

తలకొండపల్లి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై టీఎస్‌యూటీఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తోందని యూటీఎఫ్ జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యుడు రాములయ్య అన్నారు. తలకొండపల్లిలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆరో మహాసభల విజయవంతంపై సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. సమస్యల పరిష్కారం, జిల్లా మహాసభల విజయవంతంపై చర్చించారు. ఈ నెల 14, 15 తేదీల్లో షాద్‌నగర్‌లో నిర్వహించే మహాసభల కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మహాసభలకు ఫెడరేషన్ నాయకులు, కార్యకర్తలు తరలొచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, టీచర్లు రవి, రియాజ్, సర్వేశ్వర్, విజయశ్రీ, రాణి పాల్గొన్నారు.





వైకల్యాన్ని జయించి.. క్రీడల్లో రాణించి!


బ్యాటింగ్ చేస్తున్న నరేశ్


బౌలింగ్ చేస్తున్న నరేశ్

- జాతీయస్థాయి దివ్యాంగ పోటీల్లో యువకుడి ప్రతిభ
- తెలంగాణ జట్టులో కీలకపాత్ర

కులకచర్ల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): లక్ష్యాన్ని సాధించడంలో అంగవైకల్యం అడ్డుకాదని చౌడాపూర్ మండలం మరికల్ గ్రామానికి చెందిన సంధిగారి నరేశ్ నిరూపించాడు. నేషనల్ వీల్‌చైర్ క్రికెట్ పోటీల్లో నరేశ్ ప్రతిభ చాటాడు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఈనెల 4 నుంచి 6 వరకు జరిగిన నేషనల్ వీల్‌చైర్ క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ వీల్‌చైర్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ వీల్‌చైర్ జట్టు 7వికెట్ల తేడాలో విజయం సాధించింది. టోర్నీలో పాల్గొన్న సంధిగారి నరేశ్ బెస్ట్ బౌలర్‌గా రాణించారు. ఉమాంగ్ గౌరవదీప్ నేషనల్ వీల్‌చైర్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆయారాష్ట్రాల మధ్య జరిగిన క్రికెట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించి సంధిగారి నరేశ్ రాష్ట్రానికి ప్రథమ బహుమతి సాధించడంలో కీలక భూమిక పోషించారు. ఓపెనింగ్ బౌలర్‌గా రాణించి తెలంగాణ విజయంలో కీలక పాత్రధారిగా మారాడు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సాధించా

ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కష్టపడితే సాధించలేనిది ఏదీలేదు. అందుకు అంగవైకల్యమూ అడ్డు కాదు. తల్లిదండ్రుల ఆశీస్సులు నన్ను ఇంతటి వాడిని చేశాయి. వారి ప్రోత్సాహంతోనే దివ్యాంగ క్రీడల్లో విజయం సాధించా. ప్రభుత్వం త్రీవీలర్ స్కూటీ ఇస్తే బాగుంటుంది.

- సంధిగారి నరేశ్

15ఏళ్ల వయసులో ప్రమాదం

నరేశ్ 15ఏళ్ల వయసులో 2006లో దోమ మండలంలోని దాదాపూర్ గ్రామానికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు జరిగిన ఆటో ప్రమాదంలో వెన్నెముక విరిగి మంచానికే పరిమితమయ్యాడు. చిన్నతనంలోనే మంచానికే పరిమితమైనా ఇక జీవితంలో పైకి ఎదగడం అసాధ్యం అనుకున్న తరుణంలో తల్లిదండ్రులు నర్సమ్మ, నర్సింహులు ప్రోత్సాహంతో కొన్ని సంవత్సరాలకు మెల్లగా కోలుకొని వీల్‌చైర్ సాయంతో జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. చదువుతో పాటు వీల్‌చైర్ క్రికెట్‌లో ప్రావీణ్యాన్ని పొందాడు. ఆటలో అత్యుత్తమంగా రాణిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ దేశస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు.

క్రీడల్లో రాణిస్తూ..


రాష్ట్ర మంత్రి సీతక్కతో నరేశ్



తెలంగాణ వీల్‌చైర్ జట్టులో ఎడమ నుంచి కుడికి మూడో వ్యక్తి నరేశ్

ఆటలపై మక్కువతో నరేశ్ వీల్‌చైర్ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో ఆడుతూ తెలంగాణ టీం విజయాల్లో భాగమయ్యాడు. ఢిల్లీ, రాజస్థాన్, ముంబై, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో జరిగిన క్రీడాపోటీల్లో పాల్గొన్నాడు. తెలంగాణలో జరిగిన అనేక టోర్నమెంట్‌లో పాల్గొని అప్పట్లో క్రీడలశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో బహుమతులు అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన దివ్యాంగ వీల్‌చైర్ ప్రీమియర్ లీగ్‌లో క్రీడల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఢిల్లీలో జరిగిన ఇండియన్ వీల్‌చైర్ ప్రీమియర్ లీగ్‌సీజన్ 3, 4, 5 తెలంగాణ తరఫున హైదరాబాద్ జట్టులో అటవీ శాఖ మంత్రి సీతక్కతో సన్మానం పొందారు. తెలంగాణ జట్టులో ఓపెనింగ్ బౌలర్‌గా రాణిస్తూ పలు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. వీల్‌చైర్ క్రికెట్‌తో పాటు రాష్ట్ర స్థాయిలో జరిగిన పారగేమ్స్, షార్ట్‌పుట్, జావెలియన్ త్రో, డిస్కస్ త్రో మెడల్స్ సాధించారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ: డీఎస్పీ


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ కొత్త బాలకృష్ణారెడ్డి

తాండూరు రూరల్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): సమాజంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని తాండూరు డీఎస్పీ కొత్త బాలకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కరన్‌కోట్ పోలీసు స్టేషన్‌లో ఇండియా సిమెంట్స్ కంపెనీ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం కరన్‌కోట్ ఎస్‌ఐ కె.విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇండియా సిమెంటు యాజమాన్యం సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.9లక్షలు అందించి ఏర్పాటుకు సహకరించినందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో ఐసీఎల్ కర్మాగారం హెడ్ శ్రీనివాస్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సుదానిరంజన్, కరన్‌కోట్ ఎస్‌ఐ విఠల్‌రెడ్డి, పటేల్ రాంరెడ్డి, ఐసీఎల్ కర్మాగారం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సదానిరంజన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగప్ప, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, గోపాల్, మల్‌రెడ్డి, నారాయణరెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జర్నప్ప, ఉదయభాస్కర్‌రెడ్డి, షేక్ ఇస్మాయిల్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఫైనలైజేషన్‌పై సమావేశం


నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): పోలింగ్ కేంద్రాలు ఎన్నికలకు అనువుగా ఉన్నాయా? మార్పులు చేర్పులు చేయాలా? అన్న అంశంపై ఎంపీడీవో నరేందర్‌రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల ఫైనలైజేషన్, ఓటర్ లిస్టుల్లో మార్పులు చేర్పులపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మంతన్‌గౌరెల్లి, ధర్మన్నగూడ, గడ్డమల్లయ్యగూడ, నానక్‌నగర్ గ్రామాల్లో వరండాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారని, వాటిని గదుల్లోకి మార్చాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లలో వసతుల కల్పనపై నాయకులు సహకరించాలని కోరారు. ఫైనల్ పబ్లికేషన్ ఈ నెల 17న ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్ నుంచి వి.రాజునాయక్, బీజేపీ నుంచి టి.రవీందర్, మేకల యాదగిరిరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన అంగన్వాడీలు


గూడూరు నుంచి హైదరాబాద్‌కు తరలుతున్న అంగన్వాడీ టీచర్లు

కందుకూరు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి సంఘం ఇచ్చిన పిలుపు మేరకు అంగన్‌వాడీలు గురువారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. సీఐటీయూ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో సిబ్బంది నిరసన కార్యక్రమానికి తరలారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని ఇచ్చిన హామీని సీఎం అయ్యాక నెరవేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

హాస్టల్ ఎదుట బీఆర్‌ఎస్ ధర్నా


తాండూరు గిరిజన బాలికల హాస్టల్ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తాండూరు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, పరామర్శకు వస్తున్న మాజీ మంత్రులను అడ్డుకోవడం సరికాదని గురువారం తాండూరు గిరిజన బాలికల హాస్టల్ ఎదుట బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. హాస్టల్ విద్యార్థులను పరామర్శించేందుకు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవత్ రాథోడ్‌లను వికారాబాద్‌లోనే అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దీప నర్సింహులు, రాజుగౌడ్, శ్రీనివాస చారీ, నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన శ్రీనివాస్ స్వామీజీకి సన్మానం


ఎక్మాయిలోని అశ్రమంలో స్వామీజీని సత్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గోపిరజక, తదితరులు

బషీరాబాద్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): యోగా సంస్కృతం యూనివర్సిటీ ఫ్లోరిడాసిటీ (యూఎస్‌ఏ) వారి ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన చాకలి శ్రీ శ్రీనివాస్‌స్వామీజీని గురువారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపిరజక సన్మానించారు. మండలంలోని ఎక్మాయి గ్రామంలోని శ్రీబాలప్ప స్వామీజీ ఆశ్రమంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సి.రవీందర్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సాయిలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, సంయుక్త కార్యదర్శి వెంకటయ్య, పర్సాపూర్ లక్ష్మి, మండల అధ్యక్షులు మోహన్, ఉపాధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

ఈకో టూరిజం అభివృద్ధికి స్థల పరిశీలన



సంగమేశ్వర ఆలయం పరిసరాల్లో పరిశీలిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఈకో టూరిజం అభివృద్ధికి అధికారులు స్థల పరిశీలన కొనసాగించారు. చార్మినార్ జోన్‌చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలో పర్యటించారు. బొంరాస్‌పేట్ పెద్దచెరువు, సంగమేశ్వర ఆలయం చుట్టూ ఉన్న రిజర్వు ఫారెస్టును వారు పరిశీలించారు. సంగమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి బొంరాస్‌పేట్ పెద్దచెరువు, చెరువు పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈకో టూరిజం అభివృద్ధికి ఈప్రాంతం అనువుగా ఉంటుందని అధికారులు నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, కడా అధికారి వెంకట్‌రెడ్డి, అధికారులు సబిత, సిబ్బంది ఉన్నారు.

జైలులో గుండెపోటు వచ్చినా కర్కశత్వమా?



పరిగిలో మాట్లాడుతున్న గట్యానాయక్

పరిగి,డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): లగచర్ల ఘటనలో జైలులో ఉంటున్న రైతుకు గుండెపోటు వచ్చినా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడమేంటని బీఎంపీ జిల్లా అధ్యక్షుడు పి.గట్యానాయక్ విమర్శించారు. పరిగిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి కోసం పోరాడిన వీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో గుండెపోటు వస్తే ఒక ఉగ్రవాదిలా పోలీస్‌వాహనంలో బేడీలతో ఆస్పత్రికి తీసుకెళ్లడం విచారకరమన్నారు. వీర్యనాయక్‌కు ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. భూమి ఇవ్వబోమంటే అక్రమ కేసులుపెట్టి జైలుకు పంపడం, జైలులో కూడా హింసించడమేంటని ప్రశ్నించారు. అక్రమ కేసులు ఎత్తివేసి వారిని జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హరినాయక్, దోమ మండల అధ్యక్షుడు రవీందర్‌నాయక్,బాబ్యానాయక్,రవీందర్‌లు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో క్లోరల్ హైడ్రేడ్ పట్టివేత



స్వాధీనం చేసుకున్న సీహెచ్‌తో బషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులతో పట్టుబడిన వ్యక్తి

బషీరాబాద్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ పోలీసులు ఓఇంట్లో తనిఖీలు నిర్వహించగా 5 కిలోల సీహెచ్(క్లోరల్ హైడ్రేట్) పట్టుబడింది. మండల కేంద్రంలోని కొడంగల్ వరప్రతాప్‌గౌడ్ ఇంట్లో సీహెచ్ అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్నడనే సమాచారం మేరకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి విజయ్‌భాస్కర్‌గౌడ్ ఆదేశానుసారం తాండూరు సీఐ బాలగంగాధర్ నేతృత్వంలో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది బుధవారం రాత్రి సోదాలు నిర్వహించారు. ఈ మేరకు సీహెచ్‌ను స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిని విచారించారు. కర్ణాటక రాష్ట్రం నాగరాజుగౌడ్ వద్ద పెద్ద మొత్తంలో సీహెచ్ తీసుకువచ్చి కల్లు దుకణాలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని తాండూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. గురువారం సదరు వ్యక్తిని కోర్టులో హాజరుపరిచారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ నిజామొద్దీన్, సిబ్బంది మహేష్, సతీష్, శ్రీనివాస్, బీమయ్య, సుల్తాన్, కిషోర్, రాజేందర్ పాల్గొన్నారు.

మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం



దీక్షలో జేఏసీ నాయకులు

తలకొండపల్లి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండలంగా ప్రకటించే వరకు పోరాటం ఆపం అని జేఏసీ నాయకులు అన్నారు. మండల సాధన కోసం జేఏసీ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారంతో 42వ రోజుకు చేరాయి. వివిధ రాజకీయ పార్టీల, సంఘాల నాయకులు, మహిళలు, యువకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజల డిమాండ్‌పై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని జేఏసీ నాయకులు కోరారు. దీక్షల్లో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు అంజనేయులుగౌడ్, బాల్‌రామ్, అంజయ్య, శివయ్య, రవి, ఖాజా, రాజు, నిరంజన్, రవినాయక్, మహేశ్, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీటీ బాలక్రిష్ణారెడ్డి

శంకర్‌పల్లి, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని శంకర్‌పల్లి ఉప తహసీల్దార్, ఎస్సీ బాలుర హాస్టల్ ప్రత్యేకాధికారి బాలక్రిష్ణారెడ్డి ఆదేశించారు. శంకర్‌పల్లి వసతి గృహంలో గురువారం రాత్రి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడప్పుడు భోజనం బాగుండదని విద్యార్థులు ఆయనతో చెప్పారు. మెనూ ప్రకారం భోజనం రుచికరంగా ఉండేలా చూడాలని వార్డెన్ పాండును ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఆయనతో పాటు వీఆర్‌ఏ రాజశేఖర్ ఉన్నారు.

జర్నలిస్టులపై దాడి సరికాదు

వికారాబాద్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): న్యూస్ కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సరికాదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ అన్నారు. మోహన్‌బాబుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వైద్యనాథ్, గిరీష్ స్వామి, రాఘవేందర్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

వారంరోజుల్లో నాటు వేస్తాం



"నాలుగు ఎకరాల్లో వరి సాగు చేయడానికి పొలాన్ని సిద్ధం చేసుకున్నాను. ఈ సీజన్‌లో హైబ్రిడ్ రకమైన జియోమిక్స్ వరిరకం నారుపోశాను. మరో వారం రోజుల్లో వరినాట్లు వేస్తాం. పంట కాలువలను చదును చేసుకున్నాం.

- కె.ఉదయ్‌కుమార్‌రెడ్డి, రైతు, ఎదులాబాద్

సాగుకు సన్నద్ధం

వ్యవసాయ పనుల్లో అన్నదాతలు బిజీ

- ఘట్‌కేసర్‌లో 4200 ఎకరాల్లో వరిసాగు
- ఎరువులు అందుబాటులో ఉంచాం: వ్యవసాయ అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): యాసంగి సాగు ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. వానాకాలం సీజన్ ముగియగానే రైతులు తమ పొలాల్లోని గడ్డి, చెత్తాచెదారాన్ని శుభ్రంచేసి, నారుమడులను సిద్ధం చేసుకున్నారు. మరో 10, 15 రోజుల్లో వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, మర్రిపల్లిగూడలతో పాటు మూసీపరివాహక ప్రాంత గ్రామాలైన ఎదులాబాద్, పోతరాజిగూడ,



ఎదులాబాద్‌లో గట్లు చదును చేస్తున్న రైతు

మాదారం, కొత్తగూడెం, కొర్రెముల, వెంకటాపూర్, ప్రతాప్ ఎసింగారం, కాచవానిసింగారం, ముత్వేల్లిగూడ తదితర గ్రామాల్లో వరినాట్లు వేయడానికి పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే రైతులు వరిపొలాలను దున్నడం, పొలం గట్లను శుభ్రం చేయడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. యాసంగి సీజన్‌లో ఎంటీయూ 1010, కేఎన్ఎం 118, సన్నరకాలైన తెలంగాణ సోనా, హెచ్‌ఎంటీ సోనా, డబ్ల్యుజిఎల్ 14, బీపీటీ 5204ప్రైవేటు హైబ్రిడ్ రకాలైన విత్తనాల నారు పోసుకున్నారు. మండలంలో దాదాపు 4200ఎకరాల్లో వరిసాగు చేయనున్నారు. నాటుకు వారంరోజుల ముందే రైతులు తమ పొలాల్లో జింకు చల్లుకోవాలని, దీంతో వరిపైరులో జింకు లోపం రాకుండా ఉంటుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఎరువులను అందుబాటులో ఉంచామని తెలిపారు.

దుక్కులు సిద్ధం చేసుకుంటున్నాం



వానాకాలం సీజన్ ముగియగానే యాసంగి సాగుకు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నాం. వరి పొలాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తగలబెట్టడం, గట్లను సరి చేయడం వంటి పనులు చేసుకుంటున్నాం. దొడ్డురకాలైన 3366, 3066 రకాల నారుపోశాను.

- మాయ శివకుమార్, రైతు, మర్రిపల్లిగూడ

ఎరువులు అందుబాటులో ఉంచాం



మండలంలో యాసంగి సాగు కింద దాదాపు 4200 ఎకరాల్లో వరిసాగు చేయనున్నారు. ఇందుకోసం ఎరువులను రైతు సేవాసహకార సంఘాల్లో రైతులకు అందుబాటులో ఉంచాం. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం. పట్టాదారు పాసుపుస్తకంతో పాటు ఆధారుకార్డు వెంట తీసుకొస్తే ఎరువులు ఇస్తారు. నాటువేసే రెండురోజుల ముందు జింకు చల్లితే జింకు లోపం రాకుండా వరిపైరు ఏపుగా పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది. జింకును డీఏపీ, ఇతర భాస్వరపు ఎరువులతో కలిపి చల్లకూడదు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

- ఎంఏ బాసిత్, మండల వ్యవసాయ అధికారి

మున్సిపల్ జేసీబీ ఎక్కడ?

- సమాచార హక్కు చట్టం కింద కోరిన కౌన్సిలర్
- ఆంధ్రజ్యోతి కథనంతో పాటు దరఖాస్తు



ఆంధ్రజ్యోతి కథనాన్ని చూపిస్తున్న కౌన్సిలర్ సంగీత ఠాకూర్

తాండూరు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపల్ కార్యాలయం జేసీబీ ఎక్కడికి పోయిందని, వాటి వివరాలు అందజేయాలని కోరుతూ 20వ వార్డు కౌన్సిలర్ సంగీత ఠాకూర్ కోరారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆమె సమాచార హక్కు చట్టం కింద ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంతో పాటు దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అసలు జేసీబీ ఎక్కడ ఉందని ఆంధ్రజ్యోతిలో కథనం వచ్చాక వారం రోజుల్లో రప్పిస్తామని చెప్పిన అధికారులు నెలరోజులైనా తెప్పించలేదని ఆరోపించారు. అధికార పార్టీలో చేరిన చైర్‌పర్సన్, కమిషనర్‌తో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్ జేసీబీతో ఏవార్డులకు ఎన్ని లక్షలు కేటాయించి నడిపిస్తున్నారని వాటి వివరాలను అందజేయాలని కోరారు. మున్సిపల్ జేసీబీని ఇక్కడ ప్రైవేట్ పనులకు నడిపిస్తున్నారని అనుమానాలు ఉన్నాయి. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ప్రజలకు స్పష్టమైన వివరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టి సారించాలని కోరారు.

జనహితమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

తలకొండపల్లి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): సకల జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తూ పనిచేస్తోందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ అన్నారు. తలకొండపల్లిలో గురువారం నూతన ఏఎంసీ చైర్‌పర్సన్ గీతను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. కుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెమోని సుదర్శన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గీత దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. గీత మాట్లాడుతూ.. కుల వృత్తుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. సామాజిక అసమానతల నిర్మూలనే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కారు పాటుపడుతోందన్నారు. రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసి అప్పుల భారాన్ని దించిన ఘనత రేవంత్‌రెడ్డి సర్కారుకే దక్కిందన్నారు. సంక్రాంతి తరువాత అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని తెలిపారు. ముదిరాజ్‌లు సంఘటితంగా ఉండి హక్కులను సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.బాలయ్య, పాండు, అనిల్, మహేశ్, నాగరాజు, ఎన్.శేఖర్, బాలకృష్ణయ్య, బి.కుమార్, రాఘవేందర్, బాలకృష్ణ, శివ, యాదయ్య, చెన్నకిష్టయ్య, రవికుమార్ పాల్గొన్నారు.



ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన



ఎంఈవోకు ఫిర్యాదు చేస్తున్న తల్లిదండ్రులు, యువకులు

ధారూరు, డిసెంబరుయ 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మంచి చెడు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు మద్యం మత్తులో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా ధారూరు మండల పరిధిలోని స్టేషన్ ధారూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న కిష్టయ్య అనే ఉపాధ్యాయుడు మద్యం తాగి పాఠశాలలో విద్యార్థినులను తాకడం, గిల్లడం చేస్తూ తరగతి గదిలో సెల్‌ఫోన్‌లో పాటు పెట్టి డాన్సులు చేయించాడు. బాలికలు విషయాన్ని తల్లితండ్రులు చెప్పడంతో వారు పాఠశాలకు వచ్చి ఆందోళన చేశారు. ఉపాధ్యాయుడిపై ఎంఈవో శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఎంఈవో పాఠశాలలో విచారణ జరిపారు. విద్యార్థినులతో మట్లాడి వివరాలు సేకరించారు. బాలికను వేధించిన కిష్టయ్యను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అటాచ్ చేయిస్తామని, విచారణ నివేదికను జిల్లా ఉన్నతాధికారులు సమర్పిస్తామని, వారే చర్యలు తీసుకుంటారని ఎంఈవో తెలిపారు.

ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన సేవలు

ఆమనగల్లు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మునుపెన్నడూ లేని విధంగా రూ.830కోట్లను పేదల వైద్య చికిత్సలకు అందించిందని తెలిపారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.2.82లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు చెప్పా రు. ఆమనగల్లులో రూ.17.5కోట్లతో కొత్త ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కడ్తాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇర్విన్, మాడ్గుల, తలకొండపల్లి, గట్టిప్పలపల్లి ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, వైస్‌చైర్మన్ జి.భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కిషన్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బిచ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి, జగన్, మానయ్య, వెంకటేశ్వర్లుగౌడ్, ఎస్.కొండల్‌రెడ్డి, జహంగీర్, కృష్ణ, బాబ, విజయ్, జక్కు అనంతరెడ్డి పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో విద్యార్థుల ప్రతిభ



మోమిన్‌పేట్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కొత్తగడి గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో మండల కేంద్రంలోని వింటేజ్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రాజెక్టులో భాగంగా సహజ వ్యవసాయం, పారిశుధ్యం, శాటిలైట్, కమ్యూనికేషన్, ఆటోమెటిక్ డ్రైనేజీ క్లీనర్, డ్రిప్ ఇరిగేషన్, హైడ్రాలిక్ ప్రేషర్ లాంటి ప్రదర్శనలతో ప్రతిభ కనబర్చడంతో డీఈవో రేణుకాదేవి, అధికారులు విద్యార్థులను అభినందించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ చొరవ

మోడల్ స్కూల్ విద్యార్థులకు డైనింగ్ సదుపాయం



బెంచీలపై కూర్చుని భోజనం చేస్తున్న విద్యార్థులు.. ఫొటోలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగులూరు మోడల్ స్కూల్‌లో విద్యార్థినులు మధ్యాహ్నం భోజనం చేసేందుకు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ దాతల సహకారంతో డైనింగ్ సదుపాయం(బెంచీలు ఏర్పాటు) కల్పించారు. ఇటీవల కమిషనర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన సమయంలో బాలికలు చెట్ల కింద కూర్చుని భోజనం చేయడం చూశారు. దీంతో ఆయన తాను కొంత ఖర్చు భరిస్తూ దాతల సహకారంతో ఈ సదుపాయం కల్పించారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయలు కమిషనర్ బాలకృష్ణకు కృతజ్ఞతలు చెప్పారు.

కుక్కలు రాకుండా ఇళ్లకు

రంగునీళ్ల బాటిల్



రంగునీళ్ల వాటర్‌బాటిల్



ధారూరులోని ఇంటి గోడలకు అమర్చిన

ధారూరు, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): కుక్కలు తమ ఇళ్ల వద్దకు రాకుండా కాలనీ వాసులు చేసిన రంగునీళ్ల బాటిల్ ప్రయోగం విజయవంతమైంది. వికారాబాద్ జిల్లా ధారూరు మండల కేంద్రంలోని ఓ కాలనీవాసుల ఇళ్ల గోడలకు, ప్రహరీలకు పెట్రోల్ రంగు గల ద్రావణం నింపిన వాటర్ బాటిళ్లు వేలాడదీశారు. ఇలా ఎందుకు పెట్టారని కాలనీవాసులను ఆరాతీయగా కుక్కలు ఇళ్ల ముందుకు రాకుండా ఈ ప్రయోగం చేశామని చెబుతున్నారు. ఫుడ్ కలర్‌లో నీళ్లు కలిపి ద్రావణంగా తయారు చేసి వాటర్ బాటిళ్లలో నింపి గోడలకు తగిలించారు. పెట్రోల్ నింపిన వాటర్ బాటిళ్లలాగా కనిపిస్తున్న వాటిని చూసిన కుక్కలు ఆ ఇంటి దరిదాపుల్లోకి రాకుండ వెళ్లిపోతున్నాయి. ఇంతకు మునుపు ఇళ్ల ముందు కుక్కలు మల, మూత్ర విసర్జన చేయటంతో దుర్వాసన వచ్చేదని, ఈ బాటిళ్లు పెట్టినప్పటి నుంచి కుక్కలు రావడం లేదని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని వారు తెలిపారు. ఈ ఐడియా ఎలా వచ్చిందని ప్రశ్నించగా యూట్యూబ్‌లో వీడియో చూసి ఈ ప్రయోగం చేశామని కాలనీవాసులు చెప్పారు. అయితే దీనిపై ఎలాంటి సైంటిఫిక్ రీజన్ లేనప్పటికీ కాలనీ వాసులు ఈ విధానాన్ని అమలు చేయడం గమనార్హం.

నిర్మాణం పూర్తయినా
ప్రారంభంకాని షాపింగ్ కాంప్లెక్స్

- పనులు చేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- మడిగెలను స్వాధీనం చేసుకోని ఏఎంసీ


ప్రారంభించేందుకు సిద్ధమైన దుకాణాలు

ఆమనగల్లు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో దుకాణ సముదాయ నిర్మాణం పూర్తయింది. నెలల తరబడి బిల్లులు రాక కాంట్రాక్టర్ మడిగెలను మార్కెటింగ్ శాఖకు అప్పగించలేదు. దీంతో ప్రారంభానికి తీవ్ర జాప్యం అవుతోంది. అలాగే దుకాణాల ముందు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని అనుసరించి ఉన్న ఆక్రమణలను తొలగించలేదు. మార్కెట్‌యార్డ్ ఆవరణలో 8 షాపుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.65లక్షలు మంజూరుచేసింది. 2023 ఆగస్టు 18న అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అప్పటి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో పనులు చేశారు. పనులు అయినా పూర్తి బిల్లులు రాక వాటిని స్వాధీనం చేయలేదు. ఈ దుకాణాలకు టెండర్ నిర్వహించి అద్దెకిస్తే మార్కెట్ కమిటీకి ఆదాయం సమకూరుతుంది. అలాగే నిరుద్యోగులకు ఉపాధీ లభిస్తుంది. ఈ దుకాణాలను మార్కెట్ కమిటీ పాలకవర్గం త్వరగా స్వాధీనం చేసుకొని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొండా వెంకట్‌రంగారెడ్డి సేవలు చిరస్మరణీయం


వెంకట్‌రంగారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం, నాయకులు

చేవెళ్ల, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో దివగంత ఉపముఖ్యమంత్రి కొండా వెంకట్‌రంగారెడ్డి చేసిన సేవలు చిర స్మరణీయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొండా వెంకట్‌రంగారెడ్డి 133వ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని విగ్రహానికి ఆయన కుమారుడు డాక్టర్ కొండా లక్ష్మారెడ్డి, కూతురు డాక్టర్ సాధన, మనుమడు రాందేవ్‌రెడ్డి పలువురు కుటుంబ సభ్యులు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, బీజేపీ ప్రజాప్రతినిధులు పూలలు వేసి జయంతి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో వెంకట్‌రంగారెడ్డి చేసిన పోరాటం గొప్పదన్నారు. ఉపముఖ్యమంత్రిగా, రెవెన్యూ మంత్రిగా విప్లవాత్మక భూ సంస్కరణలు అమలు చేసిన మహానేత రంగారెడ్డి అని గుర్తుచేశారు. కౌలుదారుల హక్కు చట్టాన్ని రూపొందించి భూమి కోసం జరిగిన పోరాటాల్లో దున్నే వాడికే భూమి అనే నినాదాన్ని నిజం చేసిన వ్యక్తి అన్నారు. వెంకటరంగారెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ఆశయ సాధనకు పాటుపడ్డాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గొండ్ల కృష్ణాగౌడ్, ప్రధానకార్యదర్శి అనంత్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శంకర్, డాక్టర్ మల్లారి వైభవ్‌రెడ్డి, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం


శివకుమార్(ఫైల్)

మొయినాబాద్ రూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఓ గుర్తుతెలియని వాహనం వెనక నుంచి ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన మొయినాబాద్ మండలంలో జరిగింది. సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరుకు చెందిన శివకుమార్(23) గురువారం ఉదయం చిలుకూరు నుంచి హిమాయత్‌నగర్ వైపు ప్రధాన రోడ్డు పక్క నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా గ్రామ మహిళా ప్రాంగణం సమీపంలోకి రాగానే అతివేగంతో వచ్చిన వాహనం శివకుమార్‌ను ఢీకొట్టింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలై మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి):ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధి ఎంపీ పటేల్‌గూడలో ఓ యువకుడు గురువారం అనుమానాస్పదస్థితిలో పొలం వద్ద ఉన్న గదిలో ఉదయం ఉరేసుకున్న స్థితిలో మృతిచెందాడు. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎంపీ పటేల్‌గూడకు చెందిన గజ్జెల లక్ష్మి, శంకర్‌రెడ్డిలకు ఓ కూతురు, కుమారుడు తేజేశ్వర్‌రెడ్డి(24) ఉన్నారు. శంకర్‌రెడ్డి గతంలోనే అనారోగ్యంతో మృతిచెందగా తేజేశ్వర్‌రెడ్డి వ్యవసాయం చేసుకుంటున్నాడు. బుధవారం రాత్రి స్నేహితుడి పుట్టిన రోజు ఉందని ఇంటి నుంచి వెళ్లిన తేజేశ్వర్ తన పొలం వద్ద గురువారం ఉదయం ఉరేసుకున్న స్థితిలో శవమై కనిపించాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని యువకుడికి గాయాలు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి):కారుఢీకొని ఓ యువకుడికి గాయాలైన సంఘటన గురువారం ఆర్‌జీఐ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శంషాబాద్‌లోని సాతంరాయ్‌కి చెందిన అజయ్‌దాస్ శంషాబాద్‌కు పనినిమిత్తం బైక్‌పై వచ్చాడు. పని ముగించుకొని సాతంరాయ్‌కి తిరిగి వెళ్తుండగా రాంగ్‌రూట్‌లో వచ్చిన కారు(ఏపీ29 బీఆర్5199) అతడిని ఢీకొట్టింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడు అజయ్‌దాస్‌ను శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అజయ్‌దాస్ తల్లి మీన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం


వెంకటయ్య

శంషాబాద్ రూరల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మండలంలో జరిగింది. చిన్న గోల్కొండకు చెందిన వెంకటయ్య(75) గత 22న కవ్వగూడలోని తన పెద్ద కుమారుడు అంజయ్య ఇంటికి వెళ్తున్నాని చెప్పి బయల్దేరి అక్కడికి వెళ్లలేదు. ఇంటికీ రాలేదు. వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. మరో కొడుకు ముత్యాలు ఫిర్యాదుతో గురువారం కేసునమోదు చేశామని ఎస్సై కే.నరేందర్‌రెడ్డి తెలిపారు.

శంషాబాద్ మండలంలో విద్యార్థి ...

శంషాబాద్ రూరల్: విద్యార్థి అదృశ్యమైన సంఘటన మండలంలో జరిగింది. ముచ్చింతల్‌లోని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ, జీవ క్యాంపస్ విద్యార్థి గౌతమ్‌సాయిబాలాజీ ఈ నెల 12న సాయంత్రం అఫ్జల్‌గంజ్‌కు వెళ్లి వస్తానని తోటి స్నేహితులతో బయలుదేరి వెళ్లాడు. ఇంటికి రాకపోవడంతో గౌతమ్‌సాయిబాలాజీ నంబర్ 9063917627కు ఫోన్ చేస్తే స్పందించలేదు. స్టాచ్యు ఆఫ్ ఈక్వాలిటీ సెక్యూరిటీ ఆఫీసర్ సీహెచ్.మోహన్‌రావు గురువారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.నరేందర్‌రెడ్డి తెలిపారు.

మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

కడ్తాల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. పల్లెచెల్కతండాలో ఈ నెల 5న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ మహిళ ఇంట్లోకి ఇస్లావత్ మత్రు వెళ్లి ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నేర నిర్ధారణ కావడంతో గురువారం మత్రును అ రె స్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

పాఠశాల వంట గది నిర్మాణానికి శంకుస్థాపన

మాడ్గుల, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొల్కులపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించే వంటగది నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. బట్టు రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనుమడు బట్టు అశోక్‌వర్ధన్‌రెడ్డి రూ.1.2 లక్షల వ్యయంతో నిర్మించే వంట గదికి విరాళమిచ్చారు. మాజీ ఎంపీటీసీ బట్టు కిషన్‌రెడ్డి కిచెన్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశోక్‌వర్ధన్‌రెడ్డిని పాఠశాల బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. స్కూలులో సౌకర్యం కల్పించడం గ్రామస్తుడిగా తన బాధ్యతగా భావించి వంట గది నిర్మాణానికి డబ్బు సమకూర్చినట్టు అశోక్‌వర్ధన్ అన్నారు. తనలాగే గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాల్‌నారయణ, టీచర్లు లక్ష్మణ్, శోభన్, బాబు, చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, జయప్రద, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.


కిచెన్ షెడ్‌కు భూమిపూజ చేస్తున్న మాజీ ఎంపీటీసీ

మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి

తలకొండపల్లి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్‌బాబు చేసిన దాడిని ఖండిస్తూ తలకొండపల్లిలో గురువారం విలేకరులు నిరసన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరసనలో శంకర్, వెంకటరెడ్డి, చంద్రకుమార్, తిరుపతయ్య, విష్ణు, శేఖర్, అజీం, జ్యోతయ్య, సురేశ్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న విలేకరులు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



యాచారంలో సీఎం కప్ ఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ నర్సింహారావు

యాచారం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి తోటి క్రీడాకారులను గౌరవించినప్పుడే స్నేహభావం పెంపొందుతుందని, అదే క్రీడాస్ఫూర్తి అని యాచారం ఇన్స్‌పెక్టర్ ఎ.నర్సింహారావు అన్నారు. మూడు రోజుల పాటు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. గురువారం ముగింపు కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు ఆటలపోటీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. ఓడిపోయామని బాధపడకుండా వచ్చే పోటీల్లో ఎలా గెలవాలో కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో క్రీడల సమన్వయ కర్త మల్లేష్, పాఠశాలల ఉపాధ్యాయులున్నారు.

మాడ్గుల:మాడ్గులలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టు కిషన్‌రెడ్డి, ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ వినయ్ పాల్గొన్నారు.విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాబు, నాయకులు రాములు, జంగయ్య, వెంకటయ్య, హెచ్‌ఎంలు సుదర్శన్, పర్వతాలు, టీచర్లు దేవయ్య, శ్రీనివాసులు, పీడీ రామకృష్ణా పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: విద్యార్థులు క్రీడలతో గెలుపోటములను అలవాటు చేసుకుంటారని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మోకిలలో సీఎం కప్ క్రీడా పో టీల్లో విజేతలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి బహుమతులందజేశారు. విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పోటీల్లో పాల్గొన్న వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సురేష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిరాజ్, ఎంఈఓ అక్బర్, ఏపీఓ నాగభూషణం, పీఎస్ ఎల్లయ్య. నాయకులు కాంతిరెడ్డి ఉన్నారు.

మొయినాబాద్ రూరల్: క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పించి నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. సీఎం కప్ పోటీల ముగింపు వేడుకలో పాల్గొని బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో షాబాద్ దర్శన్, రాంరెడ్డి, మహేందర్, శ్రీనివాస్, రాజేష్‌గౌడ్, భాస్కర్, పి.శ్రీనివాస్‌రెడ్డి, బొక్క వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచాల: మండలంలో సీఎం కప్-2024 క్రీడా పోటీలు ముగిసాయి. మండల పరిషత్‌లో ఎంపీడీవో బాలశంకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో బాల, బాలికలను ఆరు టీంలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని ఎంపీడీవో తెలిపారు. సూపరిండెంట్ అజీం పాల్గొన్నారు.

ఆమనగల్లు: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉత్తమ క్రీడాపాలసీని అమలు చేస్తోందని ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కడ్తాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీల ముగింపు వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంఈవో సత్యనారాయణ, తహసీల్దార్ ముంతాజ్, హెచ్‌ఎం జంగయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యానాయక్, ప్యాక్స్ డైరెక్టర్ వెంకటేశ్, జహంగీర్‌అలీ, రాజేశ్, షాబుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కడ్తాల్: బహుమతులు అందజేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ గీత, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


చౌదరిగూడ: విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు, నాయకులు

తలకొండపల్లి:మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీలు ముగిశాయి. విజేత జట్లకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి బహుమతులందజేశారు. కార్యక్రమంలో పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు అజీం, జ్యోతయ్య, డిగ్రీ కృష్ణ, సత్యం, ఆరీఫ్, అనిల్, శేఖర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

చౌదరిగూడ:గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్ అన్నారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో విజేతలకు అధికారులు, నాయకులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజు, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎజాజ్, నర్సింహులు, రవికుమార్, బందయ్య, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు: విద్యార్థులు చదువులో రాణిస్తూనే క్రీడల్లోనూ ప్రతిభను చూపాలని ఎంపీవోగీత కోరారు. నేదునూరు పాఠశాలలో మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. రెండు రోజులు 35 పంచాయతీల్లో సీఎం కప్-2024 పోటీలు నిర్వహించామని తెలిపారు. మండల పోటీలు గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మండంలోని ఆయా పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కందుకూరు: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీవో గీత


మంచాలలో బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీడీవో

రుక్ముద్దీన్ మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటు

ఆమనగల్లు, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి):నాయకుడు రుక్ముద్దీన్ మృతి బీఆర్‌ఎస్‌ను తీరని లోటు అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. అతడి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. ఇటీవల మృతిచెందిన జీడిపల్లి మాజీ సర్పంచ్ రుక్ముద్దీన్ కుటుంబాన్ని గురువారం జైపాల్ పరామర్శించారు. పార్టీ తరఫున రూ.10 వేలు సాయం అందజేశారు. గ్రామాభివృద్ధికి రుక్ముద్దీన్ అందించిన సేవలను కొనియాడారు. పరామర్శించిన వారిలో మధు, మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఖాజా, మల్లేశ్, కిశోర్, తిరుపతి, గణేశ్ ఉన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జైపాల్‌యాదవ్

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ


అయ్యప్ప పడిపూజలో నిర్వాహకుడు వినోద్‌రెడ్డి, తల్లోజు ఆచారి, స్వాములు

ఆమనగల్లు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులోని వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో గురువారం అయ్యప్ప స్వామి పడిపూజను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పడిపూజ నేపథ్యంలో నిర్వాహకుడు కల్లు వినోద్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ఎస్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురుస్వామి కుట్టన్ చంద్రమోహన్‌నాయర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో భక్తులు, మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణం, సమీప గ్రామాల అయ్యప్ప, హనుమాన్ శివస్వాములు తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కలశాలతో అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలతో పూజ నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆమనగల్లు మార్మోగింది. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతో ముందుకుసాగాలని చంద్రమోహన్ కోరారు. కార్యక్రమంలో స్వాములు రఘుకిశోర్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, చంద్రారెడ్డి, నిరంజన్, ఎల్లారెడ్డి, మురళీధర్, వంశీ, నరేందర్, యాదగిరి, రాజేందర్‌రెడ్డి, కృష్ణ, యాదగిరి, రాంరెడ్డి, పాపిశెట్టి రాము, అయ్యప్ప, శివ, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే


వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం బయటకు వచ్చిన ఎమ్మెల్యే, నాయకులు

షాద్‌నగర్, డిసెంబరు 12 : (ఆంధ్రజ్యోతి) తిరుమల వేంకటేశ్వరస్వామిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు ఆయనకు ఎమ్మెల్యే ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం శాలువాకప్పి సన్మానించారు. దర్శనానంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆదేవదేవుడిని ప్రార్థించానని చెప్పారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డిగూడ అశోక్, అంబటి అంజియాదవ్, రవికుమార్, దేవగిరి నవీన్, నరసింహ, కిట్టు, శ్రీశైలం తదితరులు స్వామి తదితరులు ఉన్నారు.

సొంతింటిపై ఆశలు

(5వ పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో ఈ సర్వే కొనసాగుతోంది. మొదటి విడత ఇంటి స్థలమున్న వారికి ఇళ్ల మంజూరుకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలను లబ్ధిదారుల ఖాతాలో నిర్మాణ వివిధ దశల్లో జమ చేయనుంది.

యాప్‌లో ఏడు ప్రశ్నలు

ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్‌లో దాదాపు ఏడు ప్రశ్నలున్నాయి. "భూమి ఉందా? ఏం చేస్తుంటారు? మొత్తం కుటుంబ సభ్యులు ఎంత మంది? తదితర వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. గ్రామ పం చాయతీలో వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి అ ర్హులను గుర్తిస్తారు. సర్వే నిర్వహణకు పంచాయతీ కార్యర్శులు, మున్సిప ల్ అధికారులకు సైతం శిక్షణ ఇచ్చారు. ఇళ్లకు జిల్లాలో 3,75,013 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500ఇళ్లు మంజూరు చేస్తుంది. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా కలెక్టర్ నారాయణరెడ్డి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

నెలాఖరుకు దరఖాస్తుల పరిశీలన : కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ఈ నెలాఖరు వరకు పూర్తిచేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేపై అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారిని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రజాపాలనలో జిల్లాలో 3,75,013 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించడం జరిగిందని చెప్పారు. ప్రతీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తుందని తెలిపారు. స్థలంలేని నిరుపేదలకు కూడా రెండో విడతలో ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మండల స్థాయి నుంచి ఇద్దరు చొప్పున, మున్సిపాలిటీల నుంచి నలుగురు చొప్పున ఎంపిక చేసి మాస్టర్ ట్రైనర్ల చేత శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతీ మండలం, మున్సిపాలిటీ పరిధిలో కంట్రోల్ రూమ్, అదే విధంగా కలెక్టరేట్‌లో ఉదయం 10:30నుంచి సాయంత్రం 6గంటల వరకు టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా సర్వే నమోదులో ఏమైనా సమస్యలొస్తే నివృత్తి చేస్తారన్నారు.

'ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సీఎం విఫలం'

కందుకూరు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలు, సమస్యల పరిష్కారంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన అధ్యక్షుడు కె.రవి అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి మండల కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ నెల 14న షాద్‌నగర్‌లో నిర్వహించే తమ ఫెడరేషన్ ఆరో మహా సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. తమను మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు రవి, బుగ్గ రాములు టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎల్.ఈశ్వర్, ఎస్కే.నజీర్, పి.చెన్నయ్య, వివిధ గ్రామాల పాఠశాలల సంఘం నాయకులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభలకు తరలిరావాలి

చౌదరిగూడ: షాద్‌నగర్‌లో నిర్వహించే 6వ యూటీఎఫ్ జిల్లా మహా సభలకు ఉపాధ్యాయులు తరలిరావాలని జిల్లేడ్ చౌదరిగూడ యూటీఎఫ్ మండలాధ్యక్షురాలు నీలమోహన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కోరారు. ఈ నెల 14, 15వ తేదీల్లో షాద్‌నగర్‌లోని ఠాగూర్ పాఠశాల అవరణలో నిర్వహించే జిల్లా ఆరో యూటీఎఫ్ మహాసభలకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ నాగేశ్వర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

బదిలీ అయిన ఎంఈవోకు సన్మానం

కడ్తాల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్లపాటు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి బదిలీ అయిన సర్దార్‌నాయక్‌కు గురువారం పీఆర్‌టీయూ నాయకులు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పద్మావతి, రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంఈవోను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కడ్తాల మండలానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో శివరామ్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎంఈవో సర్దార్‌నాయక్‌ను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కార్పొరేట్‌కు దీటుగా..

(5వ పేజీ తరువాయి)


మేడిపల్లి పాఠశాలలో అమెజాన్ సంస్థ నిర్మించిన మరుగుదొడ్లు

పాఠశాల కార్పొరేట్ స్థాయిని తలదన్నేలా మారిపోయింది. రూ.70లక్షలతో పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాలకు మరమ్మతు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధునాతన వంటశాల, డైనింగ్ టేబుళ్లు

పాఠశాల ఆవరణలో ఆధునాతన వంటశాల నిర్మించారు. ఒకేసారి 200మంది విద్యార్థులు భోజనం చేయడానికి వీలుగా స్టీల్ డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేశారు. పిల్లలందరికీ స్టీల్‌ప్లేట్లు, గ్లాసులు సమకూర్చారు. అంతేకాకుండా నీటి వసతి కల్పించారు.

తరగతి గదులకు మరమ్మతులు

గతంలో వర్షమొస్తే తరగతి గదులన్నీ కురిసేవి. ప్రస్తుతం ఆ సమస్య లేకుండా క్లాస్ రూంలన్నింటి స్లాబ్‌లకు ప్లాస్టరింగ్ చేశారు. పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వం కూడా స్పందించింది. ఆన్‌లైన్‌లో క్లాస్‌లు బోధించేందుకు ఎల్‌ఈడీ టీవీలు ఏర్పాటు చేసింది. అలాగే పాఠశాలలో 7, 8, 9, 10 తరగతుల్లో విద్యార్థులు కూర్చునేందుకు నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలు భద్రపరేందుకు వీలుగా కప్‌బోర్డులను సమకూర్చారు. తరగతి గదులన్నింటికీ రంగులద్ది అందంగా మార్చారు. బాలికలకు, బాలురకు వేర్వేరుగా మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించారు. నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. ప్రతీ తరగతి గదిలో ఐదు ఫ్యాన్‌లు, లైట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు, టీచర్లకు సౌకర్యవంతంగా చేశారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



మేడిపల్లి పాఠశాలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దడం ఆనందంగా ఉంది. ఇందుకోసం అమెజాన్ సంస్థ కృషి అభినందనీయం. మిగితా స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఇతర పాఠశాలల బాగు కోసం పాటుపడాలని కోరుతున్న.

- ఉదయశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు